# سَجْدَةُ السَّهْوِ

# 20. సహూ సజ్దా పద్ధతులు

మతసిద్ధాంతం 310 : రకాతుల సంఖ్యలో అనుమానము కలిగినప్పుడు తక్కువ రకాతులు ఆచరించినట్లు నమ్మకం కలిగితే నమాజు పూర్తి చేసి సలాం చెప్పటానికి ముందు సజ్దయే సహూ చేయవలెను.

మతసిద్ధాంతం 311 : సలాం తరువాత సహూ గురించి మాట్లాడుట వలన నమాజు చెడిపోదు.

మతసిద్ధాంతం 312 : ఇమాం మరచిపోతే సహూ చేయాలి. కాని ముఖ్తది మరచిన సహూలేదు.

మతసిద్ధాంతం 313 : సజ్దయే సహూ సలాముకు ముందుకాని, తర్వాత కాని రెండు విధముల చేయవచ్చును.

మతసిద్ధాంతం 314 : సలాము తర్వాత సజ్దయే సహూ కొరకు రెండుసార్లు తషహ్హుద్ చదువుట సున్నత్‌తో నిరాధారం

عَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ إِذَا شَكَّ أَحَدُكُمْ فِيْ صَلَاتِهِ فَلَمْ يَدْرِ كَمْ صَلّٰى ثَلَاثاً أَمْ أَرْبَعاً فَلْيَطْرَحِ الشَّكَّ وَلْيَبْنِ عَلٰى مَا اسْتَيْقَنَ ثُمَّ يَسْجُدُ سَجْدَتَيْنِ قَبْلَ أَنْ يُسَلِّمَ فَإِنْ كَانَ صَلّٰى خَمْساً شَفَعْنَ لَهٗ صَلَاتَهٗ وَإِنْ كَانَ صَلّٰى إِتْمَاماً لِأَرْبَعٍ كَانَتَا تَرْغِيْماً لِلشَّيْطَانِ. رَوَاهُ مُسْلِمٌ.

హజరత్ అబూసఈద్ ఖుద్రీ (రజి) గారు ఇలా తెలిపారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు ఆదేశించారు, "ఎవనికైనా తన నమాజులోని రకాతుల విషయమున అనుమానము సంభవించినచో, మూడు రకాతులు చేసితినా, లేక నాలుగు రకాతులు చేసితినాయని, అతనికి జ్ఞాపకం లేకపోతే అతడు మొదట తన అనుమానము తీర్చుకుని (బాగుగా జ్ఞాపకము చేసుకొని) నమ్మకము చేసుకోవలెను. ఆ పై మొదట తన నమాజును పూర్తి చేసుకొనవలయును. మరియు సలామునకు ముందు రెండు సజ్దాలు చేసుకొనవలయును. ఒక వేళ ఆ నమాజు చేయు వ్యక్తి ఐదు రకాతులు చేసి ఉన్నచో ఈ రెండు సజ్దాలు కలిసి ఆరు రకాతులు అగును. ఒకవేళ అతడు నాలుగు

https://teluguislam.net

రకాతులే చేసి వుంటే ఈ రెండు సజ్దాలు సైతాను హీన పర్చును." (ముస్లిం)

عَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ صَلَّى الظُّهرَ خَمْساً فَقِيلَ لَهُ: أَزِيدَ فِي الصَّلَاةِ؟ قَالَ لَا وَمَا ذَاكَ؟ فَقَالُوا: صَلَّيْتَ خَمْساً. فَسَجَدَ سَجْدَتَيْنِ بَعْدَمَا سَلَّمَ. رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَمُسْلِمٌ وَأَبُودَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ.

హజరత్ అబ్దుల్లాహ్‌బిన్ మస్ ఊద్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు : ఒకసారి మహాప్రవక్త (స.అ.సం.) గారు జుహరు వేళ నాలుగు రకాతులు ఫరజ్‌కు బదులు ఐదు రకాతులు ఆచరించారు. "నమాజులో అధికము చేయబడినదా?" అని అచ్చట వున్నవారు విన్నవించారు. అప్పుడు ప్రవక్త (స.అ.సం.) గారు "లేదు అధికము! ఏలా?" అని పలికారు. ప్రజలు ఇలా విన్నవించారు, "మీరు ఐదు రకాతులు చేయించారు". ప్రవక్త (స.అ.సం.) గారు సలాము తర్వాత రెండు సజ్దాలు చేసారు. (అహ్మద్, బుఖారీ, ముస్లిం, అబుదావూద్, నసాయి మరియు తిర్మిజి)

మతసిద్ధాంతం 315: నమాజు చేయు వ్యక్తి మరిచి తషహ్హుద్ కొరకు కూర్చొనక ఖియాం కొరకు నిటారుగా నిలబడిపోతే తషహ్హుద్ కొరకు మరలి వెనుకకు రాకూడదు. నమాజు ముగింపులో సజ్దయే సహూ చేసుకొనవలెను.

మతసిద్ధాంతం 316 : ఒకవేళ పూర్తిగా నిలబడకముందే జ్ఞాపకము వచ్చినచో తషహ్హుద్ కొరకు కూర్చొనవలెను. మరి అలా చేస్తే అతనికి సజ్దాయే సహూ అవసరం లేదు.

عَنِ الْمُغِيرَةِ بْنِ شُعْبَةَ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللَّهِ ﷺ: إِذَا قَامَ أَحَدُكُمْ مِنَ الرَّكْعَتَيْنِ فَلَمْ يَسْتَتِمَّ قَائِمًا فَلْيَجْلِسْ وَإِنِ اسْتَتَمَّ قَائِمًا فَلَا يَجْلِسْ وَيَسْجُدُ سَجْدَتِي السَّهْوِ. رَوَاهُ أَحْمَدُ وَأَبُو دَاوُدَ وَابْنُ مَاجَةَ.

హజరత్ ముఘైరాబిన్ షోబా (రజి) గారు అంటున్నారు. మహా ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు, "ఏ వ్యక్తి అయినా రెండు రకాతుల తర్వాత తషహ్హుద్ చదవకనే నిలబడసాగితే ఇంకా పూర్తిగా నిలబడకపోతే కూర్చునవలెను. కాని ఒకవేళ పూర్తిగా నిలబడితే అలాగే నిలబడవలెను. కూర్చొనరాదు. అయితే నమాజు తర్వాత రెండు సజ్దాలు సహూ కొఱకు చేసుకొనవలెను. (అహ్మద్, అబూదావూద్, ఇబ్నెమాజా)

మతసిద్ధాంతం 317: నమాజులో ఏదైనా ఆలోచన వస్తే దానిపై సజ్దాయే సహూలేదు.

నమాజ్ విధానంఅను అధ్యాయంలో 250 సిద్ధాంతం క్రింద హదీసు చూచుకొనుడు.

https://teluguislam.net